


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news


హైదరాబాద్
24-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 203

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఇరాన్‌తో చర్చలు.. 5 రోజులు దాడులకు విరామం

## హర్మూజ్ జలసంధి ఉద్రిక్తతల మధ్య ట్రంప్ కీలక ప్రకటన

- చర్చలు సానుకూలం.. దాడులను వాయిదా వేయాలని సైన్యానికి ఆదేశం
- ఇంధన కేంద్రాలపై దాడులు తాత్కాలికంగా నిలిపివేత
- చమురు ధరలు భారీగా తగ్గుదల.. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రభావం
- 'ట్రంప్ వెనక్కి తగ్గారు' అంటూ ఇరాన్ వ్యాఖ్యలు.. అమెరికాతో చర్చలే లేవని గలీబాఫ్ ఖండన
- హర్మూజ్ మూసివేత హెచ్చరికలు కొనసాగింపు



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు గడువు విధించిన నేపథ్యంలో, ప్రస్తుతం జరుగుతున్న చర్చల కారణంగా ఇరాన్‌పై దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇరాన్‌తో చర్చలు సానుకూలంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని ఇంధన మౌలిక వసతులు, విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజులపాటు వాయిదా వేయాలని సైన్యానికి ఆదేశించినట్లు తెలిపారు.

2లో



# నేడే రైతు భరోసా నిధులు

- రైతుల ఖాతాల్లోకి జమ కానున్న పెట్టుబడి సాయం
- సిద్దిపేట జిల్లా నర్మట్టలో విడుదల చేసిన ముఖ్యమంత్రి
- ఈసారి మూడు విడతలుగా రైతు భరోసా నిధులు
- తొలి విడతలో 70 మందికి రూ.3600 కోట్ల సాయం

# మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం

- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్
- శాసనమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు.

కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు.

2లో

# బెంగాల్ ఎన్నికల ప్రచారానికి చంద్రబాబు!



- బిజెపి ప్రత్యేక ఆహ్వానం
- మమతా బెనర్జీ హవాకు చెక్
- వ్యూహాత్మకంగా కేంద్ర పెద్దలు

మే నెలలో దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఇందులో నేరుగా పశ్చిమ బెంగాల్లో అధికారంలోకి రావాలనుకుంటోంది భారతీయ జనతా పార్టీ. ఇప్పటికే అస్సాంలో అధికారంలో ఉండగా దానిని నిలబెట్టుకోవాలని చూస్తోంది. మిగతా చోట్ల మాత్రం మిత్రులతో బరిలో దిగుతోంది.





**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీకి పశ్చిమ బెంగాల్ అత్యంత కీలకం. అక్కడ మమతా బెనర్జీని ఓడించకపోతే దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సంక్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఇండియా కూటమి పట్టు బిగించే ఛాన్స్ ఉంటుంది. అందుకే అక్కడ సర్వశక్తులు ఒడ్డుతోంది భారతీయ జనతా పార్టీ.

**అప్పట్లో సాధ్యం కాలే..**

గతంలో రెండు సార్లు అధికారం చేపట్టారు మమతా బెనర్జీ. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనే మమతా బెనర్జీని ఓడించాలని భారతీయ జనతా పార్టీ గట్టి ప్రయత్నం చేసింది. కానీ దానిని తట్టుకొని నిలబడగలిగారు మమతా బెనర్జీ. బిజెపిని సవాల్ చేసి తన అధికారాన్ని నిలబెట్టుకున్నారు.

4లో

# తల్లిదండ్రులను చూసుకోని ఉద్యోగుల జీతంలో కోత

- బిల్లును ఆమోదించిన తెలంగాణ మంత్రివర్గం
- అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించుకునే యోచన
- ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రైవేటు ఉద్యోగులు,
- ప్రజా ప్రతినిధులకు కూడా వర్తించేలా చట్టం



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** కని పెంచిన తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో ఆసరాగా నిలవాల్సిన పిల్లలు.. వారిని నిర్లక్ష్యం చేస్తూ వేదనకు గురిచేస్తున్న ఉదంతాలు ఎన్నో చూస్తుంటాం. ఇటువంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు, వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆలనా పాలనను వారి పిల్లలే చూసుకునేలా చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. కన్నవారిని ఆలనా



# దానం కేసు మళ్లీ మొదటికి

- పార్టీ ఫిరాయింపుపై నాగేందర్ కు హైకోర్టు నోటీసులు
- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు కూడా
- బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిటిషన్ పై విచారణ
- వివరణ ఇవ్వాలని ఇరువురికీ ఆదేశం

- మిగతా 2వ పేజీలో

2లో

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

- రైతుబంధును 15 వేలు అని, 12వేలకు కుదింపు
- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?
- బడ్జెట్‌పై చర్చలె బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

# సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం
- బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం
- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
- ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు.

4లో



# రేవంత్ కోర్టులో జీవన్ రెడ్డి బంతి!

- కాంగ్రెస్ దూతల విస్తృత చర్చలు
- ఆ ఒక్కటి పై పట్టుబడుతున్న అసంతృప్త నేత

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మెత్తబడతారా? ఆ ఛాన్స్ ఉందా? కాంగ్రెస్ దూతలతో ఆయన ఏం చెప్పారు? కాంగ్రెస్ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకోనుంది? జీవన్ రెడ్డికి భరోసా ఇస్తుందా? లేకుంటే వదులుకునేందుకు సిద్ధపడుతుందా? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో జీవన్ రెడ్డిని వదులుకోకూడదని భావిస్తే మాత్రం పరిణామాలు


2లో

# తమిళనాట బిజెపి సీట్ల షేరింగ్

## 27 స్థానాల్లో బీజేపీ పోటీ

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలను నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ సోమవారంనాడు పూర్తి చేసింది. ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం ప్రధాన

2లో



# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

## యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు

## లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ, క్రైమ్ మిర్రర్:** పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ..

# మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు.

# ఇరాన్‌తో చర్చలు.. 5 రోజులు దాడులకు విరామం

(మొదటి పేజీ తరువాయి)

తెరవాలంటూ ఇరాన్‌కు గడువు విధించిన నేపథ్యంలో, ప్రస్తుతం జరుగుతున్న చర్చల కారణంగా ఇరాన్‌పై దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇరాన్‌తో చర్చలు సానుకూలంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని ఇంధన మౌలిక వసతులు, విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజులపాటు వాయిదా వేయాలని సైన్యానికి ఆదేశించినట్లు తెలిపారు. చర్చల ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు నిర్ణయిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో అంతర్జాతీయ చమురు మార్కెట్లలో వెంటనే ప్రభావం కనిపించింది. ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి. ఒకే రోజులో గణనీయంగా తగ్గి, ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి తగ్గిన సంకేతాలు కనిపించాయి. మరోవైపు, ట్రంప్ ప్రకటనపై ఇరాన్ భిన్నంగా స్పందించింది. తమ హెచ్చరికల కారణంగానే అమెరికా వెనక్కి తగ్గిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార మాధ్యమం పేర్కొంది. అయితే ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘేర్ గలీబాఫ్ మాత్రం అమెరికాతో ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. మార్కెట్లను ప్రభావితం చేయడానికే తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఇదిలా ఉండగా, తమ విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటే హర్మూజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. ఆ కేంద్రాల పునర్నిర్మాణం పూర్తయ్యే వరకు జలసంధిని తెరవబోమని తేల్చిచెప్పింది. అంతేకాకుండా ఇజ్రాయెల్ ఇంధన, సమాచార సాంకేతిక సదుపాయాలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని ప్రకటించింది. మొత్తంగా, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తాత్కాలికంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నప్పటికీ పరిస్థితి ఇంకా సున్నితంగానే ఉంది. చర్చల ఫలితాలపై భవిష్యత్ పరిణామాలు ఆధారపడి ఉండనున్నాయి.



## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ' మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు.జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

### ఆందోళనకరంగా

# పశ్చిమాసియా పరిస్థితి

భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొ చ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷-లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్‌ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది.

# నేడే రైతు భరోసా నిధులు

తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్. యాసంగి సీజన్ కు సంబంధించి రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఈ నిధులను విడుదల చేశారు. సోమవారం రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఈసారి మూడు విడతల్లో భరోసా నిధులు అందనున్నాయి. తొలి విడతలో దాదాపు రూ. 3,600 కోట్ల మొత్తాన్ని 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే రైతు భరోసా నిధుల విడుదలను ప్రారంభించారు. ఆదివారం సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ కర్మాగారాన్ని ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో వేదికపై నుంచే ల్యాప్ టాప్ లో మీట నొక్కి నిధులను విడుదల చేశారు. రాష్ట్రంలోని రైతులందరికీ సోమవారం నుంచి వారి ఖాతాల్లో చేరనున్నాయి. అయితే ఈసారి మొత్తం మూడు విడతల్లో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందులోనూ ఆసక్తికరమైన విధానాన్ని అనుసరించనున్నారు. దీని ప్రకారం.. తొలి విడతలో ఒక ఎకరం భూమికి రైతుభరోసా సాయం అందజేయనున్నారు. అంటే.. ఒక రైతుకు ఎన్ని ఎకరాలున్నా సరే తొలి విడతలో ఎకరానికి మాత్రమే సాయం అంధజేస్తారు. ఆ తరువాత రెండో విడతలో ఎన్ని ఎకరాలు అని నిర్ధారిస్తే ఒక్కో రైతుకు అన్ని ఎకరాలకు పెట్టుబడి సాయం అందిస్తారు. కాగా, తొలి విడతలో ఆదివారం దాదాపు రూ. 3,600 కోట్ల మొత్తాన్ని 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రేపటిలోగా రైతుల ఖాతాలోనూ 'రైతు భరోసా' నిధులు జమ అవుతాయని చెప్పారు. మిగిలిన రూ. 5,400 కోట్లను మరో రెండు విడతలలో విడుదల చేయనున్నట్టు తెలిపారు. మరో 20 రోజులలో రూ. 2,700 కోట్లు, ఆ తర్వాత 20 రోజుల్లో మరో రూ. 2,700 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమ చేయనున్నట్టుగా చెప్పారు. మొత్తంగా 45 రోజులలో రాష్ట్రంలోని రైతుల ఖాతాల్లో రైతు భరోసా కింద రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని తెలిపారు. రైతుల కళ్లలో ఆనందం చూడటమే తమ లక్ష్యమని చెప్పారు. రైతు భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ. 6 వేల చొప్పున రైతు ఖాతాల్లో జమ చేస్తుంది. మొత్తంగా మూడు విడతలలో రాష్ట్రంలోని 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ. 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ చేయనున్నట్టుగా తెలిపింది.

# దానం కేసు మళ్లీ మొదటికి

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపునకు సంబంధించిన వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. నాగేందర్ పార్టీ మారలేదని, ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అంటూ అసెంబ్లీ స్పీకర్ తీర్పునిచ్చినా.. హైకోర్టు మాత్రం షాకిచ్చింది. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు నాగేందర్ కు నోటీసులు జారీ చేసింది. ఆయనతోపాటు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కు కూడా నోటీసులు ఇచ్చింది.బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్ పై అనర్హత కేసు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. తనతోపాటు కాంగ్రెస్లో చేసిన మరో 9 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలేనంటూ స్పీకర్ ఇటీవల తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. అయితే 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నాగేందర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సికింద్రాబాద్ లోకసభ స్థానం నుంచి పోటీ చేశారు. దీంతో ఇదే అంశాన్ని పేర్కొంటూ బీజేపీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దానంపై అనర్హత వేటు వేయాలని కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం.. ఒక పార్టీనుంచి ఎన్నికైన అభ్యర్థి.. మరో పార్టీ టికెట్పై ఎంపీగా పోటీ చేయడం చట్ట విరుద్ధమని, ఇది చట్టాన్ని ఉల్లంఘించడమేనని పిటిషన్‌లో తెలిపారు. ఈ నేపథ్యంలో దానం 2024లో ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించిన నాటి నుంచే ఆయన పై అనర్హత వేటు వేయాలని అన్నారు. అంతేకాదు.. గతంలో ఇతర రాష్ట్రాల్లో ఇలానే చేసిన వారిపై సుప్రీంకోర్టు తీవ్రంగా



మండిపడిందని.. తీర్పులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ధర్మాసనం.. దానం నాగేందర్ సహా.. అసెంబ్లీ స్పీకర్ కు కూడా నోటీసులు జారీ చేసింది. ఒక పార్టీ తరఫున అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తూ.. మరో పార్టీ టికెట్ పై ఎలా పోటీ చేస్తారని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

## దానంకు అగ్నిపరీక్ష..

ఇన్నాళ్లుగా బీఆర్ఎస్ వేసిన పిటిషన్ పై విచారణ ఎదుర్కొన్న దానం నాగేందర్ కు పెద్దగా ఇబ్బంది ఎదురుకాలేదనే చెప్పాలి. వారి పిటిషన్ ను విచారించింది స్పీకరే కావడం, అది కూడా తీవ్ర జాప్యం చేయడంతో దానంతోపాటు ఫిరాయింపు ఎమ్మెల్యేలంతా అనర్హత వేటు విషయంలో ఎటువంటి ఆందోళన చెందలేదు. చివరికి సుప్రీంకోర్టు ఆదేశంతో ఎమ్మెల్యేలను విచారించిన స్పీకర్ తుదితీర్పును ఇవ్వడంతో అందరికీ ఊరట లభించినట్లయింది. కానీ, స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబడుతూ బీజేపీ హైకోర్టును ఆశ్రయించింది. ప్రత్యేకించి కాంగ్రెస్ తరఫున ఎంపీగా పోటీ చేయడం ద్వారా దానం పార్టీ మారినట్లు చెప్పడానికి బలమైన సాక్ష్యాలను మహేశ్వరరెడ్డి సమర్పించారు. దీంతో ఇప్పుడు ఏం జరగనుందన్న ప్రశ్న తలెత్తుతోంది. దీనిని దానంతోపాటు అధికార కాంగ్రెస్ ఎలా ఎదుర్కొంటుందో చూడాల్సి వుంది. నిజానికి 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడంతో.. మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్లో చేరతారన్న ప్రచారం మొదలైంది. దీంతో ఆ ఎమ్మెల్యేల చేరికలకు అడ్డుకట్ట వేసేందుకే దానంపై బీజేపీ హైకోర్టుకు వెళ్లిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# తమిళనాట బిజెపి సీట్ల షేరింగ్

కార్యదర్శి ఎడప్పాడి కె పళనిస్వామి, బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీజేపీ తమిళనాడు విభాగం చీఫ్ నయనార్ నాగేంద్రన్, పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్, అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకర్ కూడా పాల్గొన్నారు. సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. 2021లో బీజేపీకి కేటాయించిన సీట్ల కంటే 7 సీట్లు ఎక్కువగా ఈసారి కేటాయించారు. పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. అన్నాడీఎంకేకు సింహభాగం సీట్లు లభించాయి. 170కి పైగా సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుంది.సీట్ల పంపకాలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తామంతా ఒక కుటుంబమని, కలిసికట్టుగా విజయం కోసం పోరాతామని చెప్పారు. 27 సీట్లతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు.

# గోపీనగర్ ఈద్గా భూమి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి....

### జీహెచ్ఎంసీ ప్రజావాణిలో కమిషనర్, తహసీల్దార్ లకు వినతి...

### హిందూ-ముస్లిం కమిటీలు, ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఫిర్యాదు....





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపీనగర్ కాలనీలో గల ఈద్గా భూమిని అక్రమంగా ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మోతీ మసీద్ ఈద్గా కమిటీ మరియు జనచైతన్య ఎస్సీ/ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం నిర్వహించిన జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్కు, అలాగే శేరిలింగంపల్లి మండల తహసీల్దార్ (డిప్యూటీ కలెక్టర్) కు వారు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు.?ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. సర్వే నంబర్ 64/1 లో దశాబ్దాలుగా ముస్లిం కమ్యూనిటీ ఆధీనంలో ఉన్న ఈద్గా భూమిని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈద్గా వెనుక భాగంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, దీనివల్ల స్థానిక నివాసితులకు ఇబ్బందులు కలగడమే కాకుండా శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని బాపునగర్, గోపినగర్, నెహ్రూనగర్ కాలనీ వాసులు పేర్కొన్నారు.? 1973 నుండి ఉన్న రికార్డుల ప్రకారం ఈ భూమి ఈద్గా ఆధీనంలో ఉందని, శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టాలని చూస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. తక్షణమే అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన (స్థల పరిశీలన ) చేసి, కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి.? ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఆక్రమణ ల నుండి ఈద్గా స్థలాన్ని కాపాడాలి. ఈ కార్యక్రమంలో జనచైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాజర్ఘాట్ రమేష్, మోతీ మసీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ జాకీర్ అహ్మద్, నెహ్రూనగర్ నూరానీ మసీద్ అధ్యక్షులు గఫ్ఫార్, బాపునగర్ హనుమాన్ యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ ముదిరాజ్ మరియు బాపునగర్, గోపినగర్, నెహ్రూనగర్ కాలనీల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మాడుగుల పల్లి మండలంలో బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్

**ప్రభాత సూర్య మాడుగులపల్లి (మార్చి 23) ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని చట్ట భద్రత కల్పించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు ఇచ్చిన ఆరు గ్యారంటీలను విస్మరించినందున అసెంబ్లీని ముట్టడి చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపునివ్వడం జరిగింది అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ బిజెపి కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడి చేస్తారని భావించిన ప్రభుత్వం ముందస్తుగా పోలీసులను రంగంలోకి దింపి అక్రమ అరెస్టులుచేయడం జరిగింది. మండల అధ్యక్షుడు ఇటిక్యాల జాన్ రెడ్డి మాట్లాడుతూ అరెస్టులు మాకు ఏమీ కొత్త కాదని ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇప్పటికైనా కాంగ్రెస్ బుద్ధి మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డ వెంకట్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ మాడుగులపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు మాడుగుల పల్లి బూత్ అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఖాసీం కు స్వర్ణ నంది ఉగాది పురస్కారం



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఆధ్యాత్మిక ప్రసంగాల ద్వారా ఆకట్టుకున్న ప్రముఖ మోటివేటర్ జ్యువలరీ వ్యాపారి షేక్ ఖాసిం(గోల్డ్) కు స్వర్ణ నంది ఉగాది పురస్కారం లభించింది. ఖమ్మం జిల్లా చింతకాని మండలం కోమట్ల గూడెం గ్రామానికి చెందిన ఖాసీం ఖురాన్ ఆధ్యాత్మిక ప్రసంగాలతో మోటివేటర్ గా అందిస్తున్న సేవలు గుర్తించి ఆయనకు స్వర్ణ నంది పురస్కారం మెమంటో అందజేశారు. నిన్న ఖమ్మం బైపాస్ రోడ్డు రామగిరి ఫంక్షన్ హాల్లో మొగిలి ఎన్ ఎస్ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలలో స్వర్ణ నంది పురస్కారంతో పాటు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ సినీ డైరెక్టర్ ప్రొడ్యూసర్ మొగిలి నాగేశ్వరావు కన్వీనర్ మొగిలి గుణకర్ కో-కన్వీనర్ నాగసాయి ఆర్గనైజర్ పుట్టపర్తి నరసింహారావు పలువురు సినీ నటులు తదితరులు పాల్గొన్నారు.

## గోపనపల్లిలో అక్రమ నీటి తరలింపు...

### తీవ్ర తాగునీటి సంక్షోభం, ఎమ్మార్వోకు గ్రామస్థుల ఫిర్యాదు...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి మండలం పరిధిలోని గోపనపల్లి గ్రామంలో భూగర్భ జలాల అక్రమ వినియోగం, ట్యాంకర్ల ద్వారా నీటి తరలింపుల కారణంగా తీవ్ర తాగునీటి సంక్షోభం నెలకొంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఈ సమస్యపై గ్రామస్థులు పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ పరిస్థితి మరింత విషమించిందని తెలిపారు. గ్రామ పరిధిలో పెద్దఎత్తున బోర్లు ఏర్పాటు చేసి ట్యాంకర్ల ద్వారా నీటిని వాణిజ్య అవసరాల కోసం తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ప్రభావంతో భూగర్భ జల మట్టాలు గణనీయంగా పడిపోయి బోర్లు ఎండిపోయాయి. ప్రస్తుతం 1200 నుంచి 2000 ఫీట్లు బోర్లు వేసినా నీరు అందని పరిస్థితి నెలకొంది. ఫలితంగా గ్రామ ప్రజలు రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు గ్రామస్థులు ట్యాంకర్లను అడ్డుకుని నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ తాత్కాలిక చర్యలకే పరిమితమైందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిపై సోమవారం (23-03-2026) గోపనపల్లి గ్రామస్థులు శేరిలింగంపల్లి ఎమ్మార్వో ( డిప్యూటీ కలెక్టర్) మహిపాల్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసి అక్రమ నీటి తరలింపును అరికట్టడంతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి విచారణ జరిపి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజు నాయక్, మూలగిరి శ్రీనివాస్, సురేందర్, శివకుమార్, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుంటలను కబ్జా చేసిన పరిశ్రమలపై చర్యలేవి

### నల్లకుంట, బోడకుంట ధ్వంసం చేసిన పరిశ్రమల యజమాన్యం



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చ్ 23:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామంలో ఉన్న నల్ల కుంట, బోడ కుంటలను ఏరో పరిశ్రమ యాజమాన్యం ధ్వంసం చేశారని హత్నూర మండలం మాజీ ఎం పీ టీ సీ ల పోరం అధ్యక్షుడు రాజేందర్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.రాజేందర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఏరో పరిశ్రమ యాజమాన్యం నల్లకుంట కట్ట, అలుగులను ధ్వంసం చేసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ కుంటలు పలు సంవత్సరాలుగా సాగునీటి అవసరాలకు, భూగర్భ జలాల పెంపుకు కీలకంగా ఉపయోగపడుతున్నాయి. అయితే, ఇటీవల పరిశ్రమల విస్తరణ పేరుతో కుంటల పరిరక్షణకు సంబంధించిన నియమాలను పక్కన పెట్టి కట్టలను కూల్చివేయడం, నీటి ప్రవాహ మార్గాలను మార్చడం వంటి చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తుంది.దీంతో కుంటల్లో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడంతో పాటు, భవిష్యత్తులో గ్రామానికి నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని స్థానిక రైతులకు పంటపొలాలకు నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. పర్యావరణానికి హానికరమైన ఈ చర్యలను తక్షణమే ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుంటలను పునరుద్ధరించి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాఘవపురం సర్పంచ్ మమత సంతోష్..

**ఆలేరు మార్చి 23 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని రాఘవపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మమత సంతోష్ సోమవారం రోజున ఉచిత పశు వైద్య శిబిరన్ని ప్రారంభించి పశువులకి ఉచిత గర్భ కోశ మరియు గాలి కుంటు టీకాలు వివిధ రకాల చికిత్స లు 70 పశువులకు అందిచటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా పశుగనాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకులు డాక్టర్ రాజశేఖర్, పశువైద్యాధికారులు డాక్టర్ చైతన్య, డాక్టర్ నవీన్ , గోపాలమిత్ర సూపర్వైజర్ భాను, వి ఎల్ వో శ్రీనివాస్,ఉప సర్పంచ్ మద్దెల నరేష్, వార్డ్ మెంబెర్స్ జవ్వాజి ప్రదీప్, ఎర్ర దేవేంద్ర, తుంగ సుస్మిత, గోపాలమిత్రలు కృష్ణ,సుధాకర్,శ్రీకాంత్, కుమారస్వామి, వరలక్ష్మి,రైతులు కరికి బీరయ్య వస్పరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు



## భగత్ సింగ్ స్ఫూర్తితో కాగడాల జ్వాలలు

### బాలానగర్లో మారుమోగిన విప్లవ నినాదాలు

**బాలానగర్, మార్చి 23 (ప్రభాత సూర్య):** బాలానగర్ డివిజన్ పరిధిలో సోమవారం షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా డి.వై.ఎఫ్.ఐ, ఐద్వా, సిఐటీయు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కాగడాల ర్యాలీ నిర్వహించారు. రాజుకాలనీ గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక ప్రధాన వీధుల గుండా సాగుతూ ప్రజల్లో దేశభక్తి జ్వాలలు రగిలించింది. కాగడాల కాంతులతో



ముందుకు సాగిన కార్యకర్తలు విప్లవ నినాదాలతో ప్రాంతాన్ని మారుమోగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటీయు నాయకులు రాజశేఖర్, డి.వై.ఎఫ్.ఐ నాయకులు చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ త్యాగం యావత్ భారతదేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. యువతలో చైతన్యం కలిగించడమే ఈ ర్యాలీ లక్ష్యమని తెలిపారు. వారు ఇంకా మాట్లాడుతూ, భగత్ సింగ్ కలలు కనిన సమానత్వ సమాజం ఇప్పటికీ పూర్తిగా ఆవిష్కృతం కాలేదని, పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, కార్మికులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం అవసరమని అన్నారు. యువత, కార్మికులు, మహిళలు ఐక్యంగా ముందుకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆలోచనలు కేవలం చరిత్రలో మాత్రమే కాకుండా నేటి సమాజంలో కూడా మార్గదర్శక శక్తిగా నిలుస్తాయని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు భగత్ సింగ్ అమర్ రహే, ఇంక్విలాబ్ జిందాబాద్, యువత ఒక్కటైతే మార్పు సాధ్యం వంటి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగడాల ర్యాలీని చూసేందుకు స్థానిక ప్రజలు భారీగా చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ నాయకులు మణిదీప్, ఐద్వా నాయకురాలు విజయ, భాగ్యలక్ష్మి, ఉమారాణి, సిఐటీయు శంకర్, ధర్మారావు, రాము, వెంకటయ్య విద్యార్థులు, మహిళలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగత్ సింగ్కు ఘనంగా నివాళు లు అర్పించారు.



## తెలంగాణ రాష్ట్ర శాసన మండలి విప్ గా ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ నియామకం

### కష్టపడే నాయకత్వానికి ఎల్లప్పుడు విజయం వరిస్తుంది

### తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్ల జాన్

**కూకట్ పల్లి, మార్చి 23 (ప్రభాత సూర్య) :** విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రజా సేవలో ఎదిగి, విద్యార్థుల ఆశయాలను సాకారం చేసే నాయకుడిగా నిలిచి ఎమ్మెల్సీ గా, నేడు తెలంగాణ శాసన మండలిలో ప్రభుత్వ విప్ గా నియమితులైనా బల్మూర్ వెంకట్ కి హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ మీ నాయకత్వానికి, అంకితభావానికి ఈ పదవి నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. ఈ బాధ్యతల్లో మరింత విజయాలు సాధిస్తూ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. కష్టపడే నాయకత్వానికి ఎప్పుడూ విజయం తోడుంటుందని, వెంకట్ బాల్మూర్ విప్ పదవి అదే సాక్ష్యం అని అన్నారు. నిరంతర శ్రమ, అంకితభావం, పార్టీ పట్ల నిబద్ధత, ఇవే వెంకట్ బాల్మూర్ ని ఈ స్థాయికి తీసుకువచ్చాయని, మీ కృషికి వచ్చిన ఈ గుర్తింపు, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలకు నడిపించాలని ఆయన ఆకాంక్షించారు.

# కలెక్టర్‌కు వినతి

## గుండ్రాపల్లి గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలి- ఏసి రెడ్డి బుచ్చిరెడ్డి మాజీ సర్పంచ్

**నల్గొండ ప్రభాత సూర్య :** సోమవారం గ్రీవెన్స్ లో భాగంగా నల్గొండ కలెక్టర్ కు గుండ్రాపల్లి గ్రామపంచాయతీ చిట్యాల మండలం మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సదుపాయాలు మంజూరు చేసి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని ఏసి రెడ్డి బుచ్చిరెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి కలెక్టర్కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మా యొక్క గ్రామంలో మొత్తం వ్యవసాయ భూమి 4100 ఎకరాల భూమి కలదు. ఇందులో వెంచర్లకు, పరిశ్రమలకు ఏపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి 1800 ఎకరాలు కేటాయించడం జరిగింది. 13 వెంచర్లకు దాదాపు 700 ఎకరాలు ఎలాంటి నిబంధనలు పాటించకుండా ప్లాట్లు విక్రయించుచున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు పాలకవర్గం కార్యదర్శి ఎలాంటి నిబంధనలు పాటించకుండా వెంచర్ల యజమానులకు అన్ని విధాలుగా సహాయం చేసి గ్రామ ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఇట్టి విషయంపై అనేకసార్లు పంచాయతీ కమిషనర్ హైదరాబాద్కు ఇవ్వడం జరిగింది ఆర్జీలు. పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవో తో కుమ్మక్కై గ్రామ ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఇట్టి విషయంపై గ్రామ సభలో ఎన్నో సార్లు తీర్మానం చేసినప్పటికీ కార్యదర్శి ప్రజలను మోసం చేస్తున్నారు. హరిజనవాడలో 30 సంవత్సరాల క్రితం కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగింది అది శిథిలావస్థలో ఉన్నది. మిషన్ భగీరథ నీటి సప్లై లేదు, ఆరోగ్య ఉప కేంద్ర భవనం ఉన్నప్పటికీ నర్స్ పోస్ట్ మంజూరు చేయాలి, గ్రంథాలయ పవనం మంజూరు చేయాలి అంగన్వాడి కేంద్రాలకు పక్క భవనాలు మంజూరు చేయాలని కలెక్టరు ను కోరారు.

## ప్రజావాణిలో వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల జిల్లా డి సి ఓ మనోజ్ కు వినతి పత్రం ఇస్తున్న రైతులు



పెగడపల్లి మార్చి 23( ప్రభాత సూర్య) జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల జిల్లా డిసిఓ మనోజ్ కు రైతులు వడ్లు కొనుగోలు చేయాలని వినతి పత్రం ఇచ్చారు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పెద్ద మనసుతో పెగడపల్లి మండలం ఏడు మోటల పల్లె లో ప్రభుత్వ భూమి మూడు ఎకరాలు వారి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంజూరు చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం బిట్ సెంటర్ మంజూరు చేశారు ఏప్రిల్ 10వ తేదీన బీట్ కేంద్రం ప్రారంభం చేసి కొనుగోలు చేస్తామని జగిత్యాల జిల్లా డి సి ఓ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం యువజన జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగవత్ జీవన్ నాయక్, ఉప సర్పంచ్ అజ్మీరా రజిత కుమార్ నాయక్, వార్డు సభ్యులు నగవత్ లక్ష్మణ్ నాయక్, నగా వత్ దివ్య, మాజీ సర్పంచ్ అజ్మీరా హరిలాల్ నాయక్, పెద్దలు అజ్మీరా రామ నాయక్, రైతులు అజ్మీరా సామ నాయక్, అజ్మీరా రాజేష్ నాయక్, అజ్మీరా రామచంద్రం నాయక్, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ మార్చి 23:** ( ప్రభాత సూర్య) మిర్యాలగూడ మండలం అన్నారం, గద్దగూడుతండా గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులను శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంత ఇంటికలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ వారి కుటుంబాలలో ఆనందాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామి అయినందుకు గర్వంగా ఉందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు.ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, అనునిత్యం మీకు అండగా ఉంటామన్నారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానిది దిశా నిర్దేశం లేని బడ్జెట్

## రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తామన్న ఒసే లేదు

**మిర్యాలగూడ, మార్చి 23: - (ప్రభాత సూర్య) :** తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడని, ఇది ప్రజలను మోసం చేసే వంచన బడ్జెట్ అని మిర్యాలగూడ బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా ధ్వజమెత్తారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రైతు, బిసి , ఎస్సీ , ఎస్టి , మైనారిటీలకు బడ్జెట్ లో జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, బడ్జెట్లో ఆ ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటని జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి అరకొర నిధులు కేటాయించి రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు. కేసీఆర్ హయాంలో రైతన్నకు లభించిన గౌరవం నేడు కరువైందనీ శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. వరి వద్దు ఆయిల్ పామ్ సాగు చేయమని సిఎం చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. ప్రజానిధులను దుర్వినియోగం చేస్తున్నారని వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య యాదవ్ అన్నారు. రైతులు, పేద ప్రజలు, కార్మిక వ్యతిరేక బడ్జెట్ అని నాయకులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు. బీసీలకు కార్పొరేషన్ల ద్వారా ఇచ్చే రుణాలకు మొండిచేయి చూపారు. కుల వృత్తులను ప్రోత్సహించే పథకాలకు నిధుల కోత విధించడం బీసీ వర్గాల పట్ల ప్రభుత్వ వివక్షకు నిదర్శనమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నబీమోజు నాగార్జునచారి అన్నారు. దళిత బంధు పథకాన్ని అటకెక్కించి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడం దారుణం. గిరిజన తండాల




అభివృద్ధికి కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనస్త్రచిట్టిబాబునాయక్, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ అన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం కేటాయించిన నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని గతంలో ఉన్న విద్యా, ఉపాధి పథకాలను ప్రభుత్వం నీరుగారుస్తోందని మునిసిపల్ కౌన్సిలర్ ఎండి.ఇలియాజ్, సీనియర్ నాయకులు ఖాజా మొయినుద్దీన్, మాజీ వైస్ చైర్మన్ ఎండి.మగ్దుం పాషా, నాయకులు ఎండి.మాజీద్, ఎండి.షోయబ్ అన్నారు.ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బడ్జెట్ లో వాటికి నిధులు చూపకుండా ప్రజలను మభ్యపెడుతోంది. ఇది అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ కాదు, తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టి, సంక్షేమాన్ని తుంగలో తొక్కే బడ్జెట్ అని ఆగ్రహం యడవెల్లి శ్రీనివాసరెడ్డి, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్, పేరాల కృపాకర్రావు, చౌగాని బిక్షంగౌడ్, అమరావతి సైదులు, కొత్త మరేడ్డి, పీసీకే ప్రసాద్, ఐల వెంకన్న, ధనావత్ శంకర్ నాయక్, మాలవత్ రవీందర్ నాయక్, రాబర్ట్, లావూరి సుధాకర్,అలీం, భూక్యా రాంబాబు, అసిం, షేక్ రఫీ,ఎషేక్ మస్తాన్, కనిగిరి శ్రీను, సక్రాం నాయక్, గోటే కనకయ్య, రమావత్ వినోద్ నాయక్, కృష్ణ నాయక్, పులి జగదీష్ బాబు, కర్ర ఇంద్రారెడ్డి, జానునాయక్, రంగా నాయక్, సూర్యానాయక్, రాజబోయిన గోపి, షేక్ ఫయాజ్, కొర్ర చిన్ననాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ బలిదానం నేటి యువతకు స్ఫూర్తిదాయకం

### సీఐటీయు నేత మల్లేష్





**మిర్యాలగూడ మార్చి 23:-( ప్రభాత సూర్య)** :భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు అమరులైన మార్చి 23 రోజు దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుతామని కలిసికట్టుగా కదలాలని ఈ సందర్భంగా ప్రతిన పూనాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు . సోమవారం స్థానిక తెలంగాణ అమరావీరుల స్థూపం, సాగర్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో చివరి శ్వాస వరకు స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన భగత్ సింగ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. భగత్ సింగ్ పుట్టినప్పటినుంచి స్వతంత్ర భావజాలం ఉన్న వ్యక్తి అన్నారు. ఆయనతో పనిచేసిన రాజ్ గురు, సుఖదేవులు అదే భావాలు కలిగి స్వాతంత్రం కావాలని పోరాటం చేసిన వీరులన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గౌతమ్రెడ్డి రామ్మూర్తి, రవినాయక్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డిలు, ఎఫ్సిఐ వద్ద భగత్సింగ్ చిత్రపటానికి ఆలగడప ఆశా వర్కర్స్ ఆధ్వర్యంలో సిఐటియు నాయకులు గౌతమ్ రెడ్డి వీరారెడ్డి లక్ష్మీనారాయణ మహేశ్వరి పద్మ సరిత నివాళులర్పించారు.

## యువత చెడుదారి పట్టకుండా భగత్ సింగ్ స్ఫూర్తితో నడవాలి

**మిర్యాలగూడ మార్చి 23:-( ప్రభాత సూర్య) :** సిపిఐ కార్యాలయంలో సోమవారం విప్లవ వీరుడు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ 95 వ వర్ధంతి ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఉపయోగకర, నిస్వార్థ పద్ధతిలో యువత చెడతోవా పడకుండా భగత్ సింగ్ ఆదర్శాలని తీసుకుని ముందుకు పోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని చెప్పి ఆచరణలో పెట్టక యువతను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యువతతో పెట్టుకుంటే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సభలో నాయకులు, సిపిఐ వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, ఏఐవైఎఫ్ నాయకులు గువ్వల శేఖర్ బంటు రాము వెంకన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా యశ్వంత్ సంతోష్ మహమ్మద్ రఫీ బంటు దేవి వరప్రసాద్ అభిషేక్ రాఘవ సంజయ్ గౌతమ్ దీపక్ పాల్గొన్నారు



## భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం.పి.వై.ఎల్.-పి.డి.ఎస్.యూ...

ఆలేరు మార్చి 22 ప్రభాత సూర్య: బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి 23 ఏళ్ల వయసులోనే తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 95 వ వర్ధంతి సందర్భంగా పరాయి దేశాల మీద ఆధిపత్యం చెలాయించాలని చూస్తున్న అమెరికా దురాక్రమణాలకి యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడదామని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్దేశ్వర్, శ్రీకాంత్ లు అన్నారు.భగత్ సింగ్ 95వ వర్ధంతి ఆలేరులోని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్, సిద్దేశ్వర్, శ్రీకాంత్ లు మాట్లాడుతూ భారతదేశాన్ని 200 సంవత్సరాలు పాలించిన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 23 ఏళ్ల వయసులోనే పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన ఆ మహావీరుల స్ఫూర్తితో ఇవాళ ప్రపంచ దేశాలపై యుద్ధాల పేరుతో తమ దురాక్రమణాలను కొనసాగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, ఆనాడు భగత్ సింగ్ స్వతంత్రం అంటే పాలకులు మారడం కాదని పరిపాలన విధానం మారాలని చెప్పారని తెల్లవాడు పోయి నల్లవాడు రావడం స్వతంత్రం కాదని, బానిస బ్రతుకులు పోవాలని,అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధం కేవలం తమ అధిపత్యాన్ని చలాయించడానికి



మాత్రమే అని, ఇజ్రాయిల్ తో కలిసి ఒక దేశ అధ్యక్షుడు చంపడం ఆ దేశం పై విచ్చలవిడిగా బాంబు దాడులు చేయడం, ఇది శాంతికి వ్యతిరేకమని ప్రతి దేశానికి తమ సార్వభౌమాధికారం ఉంటుందని, దాన్ని కాదనే హక్కు ఎవరికీ లేదని, ఇవాళ దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ అమెరికాకి తొత్తుగా మారి ట్రంపు చెప్పిన ప్రతిదానికి వత్తాసు పలుకుతున్నారని, మిత్ర దేశమైన ఇరాన్ ని కాదని, ఇజ్రాయిల్ కి మద్దతు పలకడం ఇరాన్ నుంచి రావాల్సిన ఆయిల్ సంపదలు రాకుండా ఆగిపోవడం, దేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల కొరతకు కారణమైందని, ఈ కారణంతో గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై అధిక భారం మోపారని, వీటన్నిటికీ కారణం అమెరికా యుద్ధం మాత్రమే అని, ట్రంప్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు సుగదేవుల వర్ధంతి సభలను మార్చి 23 నుండి 30 వరకు వాడవాడల జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ. జిల్లా అధ్యక్షులు ఆర్.ఉదయ్, పి.వై.ఎల్. జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్ధులు,కుమారస్వామి, శికిలం వెంకటేష్, ఆకుల కృష్ణ, తమ్మడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉల్లంగి పద్మకు స్వర్ణనంది ఉగాది పురస్కారం

**ఖమ్మం (ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం నగరం యూపీహెచ్ కాలనీకి చెందిన అంగన్వాడి టీచర్ ప్రాముఖ్య సామాజిక సేవకురాలు తెలంగాణ ఉద్యమకారిణి ఉల్లంగి పద్మ స్వర్ణ మంది ఉగాది పురస్కారం అందుకున్నారు. నిన్న ఖమ్మంలో రామగిరి ఫంక్షన్ హాల్ లో మొగిలి ఎంఎస్ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలలో స్వర్ణ నందితో పాటు మెమొంటు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ మొగిలి నాగేశ్వరావు మొగిలి గుణకర్ మొగిలి నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

## కొరకొప్పుల యశోద కు నివాళులు అర్పించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పండ్రేగుపల్లి గ్రామం లో కొరకొప్పుల యశోద దశదినకర్మ హాజరై ఆమె చిత్రపటానికి కు నివాళులు అర్పించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్. యశోద కుమారులు కొరకప్పుల రాంబాబు –శిరీష అల్లుడు కూతురు బొడ్డు గురవయ్య –నాగేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో బొడ్డు గురవయ్య పడిశాల వెంకన్న కనకారావు చంద్రయ్య రవి వీరస్వామి జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజ్ గురు, సుకుదేవుల 95వ వర్ధంతి




**ఆలేరు. మార్చి.23. ప్రభుత్వ సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా,ఆలేరు లోని సిపిఐ(ఎంఎల్)ఎన్డీఆర్ కార్యాలయంలో బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో అసువులు బాసిన అమరులు కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల 95 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులర్పించారు,ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర నాయకులు పంగ నాగరాజు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన అమరుల స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సామ్రాజ్యవాద వ్యతిరేకతే నిజమైన జాతీయత అని తెలిపారు.ఒక దేశాన్ని మరొక దేశం దోపిడీ చేయడానికి యుద్ధాలు చేస్తూ సామ్రాజ్యవాదాన్ని అమెరికా పెంచి పోషిస్తున్నదని అన్నారు.ఈ యుద్ధాలు ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని తెలిపారు.ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ చేసే దురాక్రమణ దాడులను వెంటనే ఆపాలను కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు,పి వై ఎల్ నాయకులు పి.రవి,బి వెంకటేష్,పి నాగరాజు,జి రమేష్,టి శ్రవణ్,పి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లను వేధిస్తున్న ప్రభుత్వం

### వారి బకాయల చెల్లింపులో నిర్లక్ష్యం

### అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ సభ్యుల వాకౌట్

హైదరాబాద్:ప్రభుత్వ ఉద్యోగలు జీతభత్యాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా సభ నుంచి వెళ్లిపోయారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడంలో అలసత్వం వహించడం, పీఆర్సీ డీఏ విషయంలో సీపీఎస్ విషయంలో, ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి సభ నుండి వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గళమెత్తారు. వారి పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు కేపీ వివేకానందా , కల్వకుంట సంజయ్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ నెలకు రూ. 700 కోట్ల బకాయిలను చెల్లిస్తామని చెప్పి , ఇంతవరకు చెల్లించలేదని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగులు వారి మనోవేదనను చెప్పుకోలేక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారురని, 5 డీఏలు ఎప్పుడు ఇస్తారని ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని కోరారు.

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

### అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

### మతోన్మాదం మాకొద్దు,

### డివైఎఫ్ఐ జిల్లా నాయకులు

### ఉప్పల పెల్లి బాలక్రిష్ణ



సంస్థాన్ నారాయణపురం, మార్చి 23(ప్రభాత సూర్య): దేశ స్వాతంత్రం కోసం, 23 సంవత్సరాల వయసులో , ఉరితాడును, ముద్దాడి, అమరులైన, షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 95 వర్ధంతి సందర్భంగా అల్లందేవిచెరువు గ్రామంలో కాగడాల ప్రదర్శన నిర్వహించి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాడు బ్రిటిష్ పాలకుల వ్యతిరేకంగా, పార్లమెంటుపై బాంబు, వేసి తమ నిరసన తెలియచేయాలనుకున్నారు. అనంతరం పారిపోయే అవకాశం ఉన్న, అక్కడున్న సైన్యానికి పట్టుబడ్డారు. ఏండ్ల తరబడి జైల్లో పెట్టడం జరిగిందని వారన్నారు.చివరికి ఒక ఐదు నిమిషాల ముందు ఆయనను ఉరి తీసే ముందు, అధికారులు, మీ చివరి కోరిక ఏంటని, అడిగితే నేను కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను పూర్తిగా చదవలేదు, ఒక ఐదు నిమిషాలు సమయం ఇస్తే, పూర్తి చేస్తాను, ఇదే నా చివరి కోరిక అని అతను చెప్పడం జరిగిందని, కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక చదివి ఇక మీరు ఉరి తీసుకోవచ్చని సెలవిచ్చిన మహనీయుడు, ఆ రకంగా అతను ఉరి తీయబడ్డారు. అతని మరణం భారతదేశంలో ఒక ఉజ్వలమైన విప్లవోద్యమానికి నాంది పలికిందని ఆయన అన్నారు.ఆయన యువతకు ఐకాన్ గా ఉన్నారని, అతని ఆశయా బాటలో, డివైఎఫ్ఐ మొదటి నుండి పోరాడుతున్నదని అన్నారు. అమెరికా సామ్రాజ వాదానికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న దని తెలియజేశారు. భవిష్యత్తులో ఈ పోరాటం మరింత ముందుకు తీసుకెళ్తామని పిలుపునించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు గుండు జంగయ్య, వార్డు సభ్యులు గుండు లింగస్వామి, జంగయ్య , గుండు సుధాకర్, నరసింహ, రామకృష్ణ, జనిగల విష్ణు, చందు, బద్దం రిక్కి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆరాధ్య దైవం జంబవంతుడు.. ......

### వచ్చే సంవత్సరం లక్ష మంది తో జాతర నిర్వహిస్తాం ...... టి ఎమ్మార్పీఎస్. వంగపల్లి శ్రీనివాస్.





**ఆలేరు మార్చి 23 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలోని ఆది జాంబవ దేవాలయాన్ని టి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ సోమవారం రోజున సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని పురాతన కాలంలో "జంబూ ద్వీపం"గా పిలిచేవా రని,ఆ ద్వీపాన్ని జాంబవంతుడు పరిపాలించా డని తెలిపారు.ప్రస్తుతం హిందుత్వ పేరుతో దేశంలో దళితులపై దాడులు జరుగుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపకులాలు,సబ్బండ కులాలకు మూలకులం మాదిగ కులమేనని అన్నారు.బ్రిటిష్ కాలంలో హరిజ నులను ఆది హిందువులు గా పిలిచేవారని గుర్తు చేశారు. మాదిగల ఆరాధ్య దైవం జాంబవం తుడని, ద్రావిడ సంస్కృతికి ఆయనే మూలాధారమని పేర్కొన్నారు. భూమిపై పంటలు పండించవచ్చని మొదటగా చెప్పింది జాంబవంతుడేనని, అందుకే పురాణాల ప్రకారం ఆయన భూమి కంటే ఆరు నెలలు ముందే పుట్టాడని వివరించారు.గతంలో సబ్బండ కులాలను మేల్కొలిపింది మాదిగల డప్పేనని, చనిపోయిన జంతువుల చర్మంతో చెప్పులు తయారు చేసి మానవాళికి రక్షణ కల్పించింది మాదిగ సమాజమేనని అన్నారు.భవిష్యత్తులో జాంబవంతుడిని దేశవ్యాప్తంగా ఆరాధించాల్సిన అవసరం ఉందని,ముఖ్యంగా మాదిగలు తమ ఆరాధ్య దైవంగా ఆయనను పూజించాలని పిలుపునిచ్చారు.అన్ని మాదిగ సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, 2027 మార్చిలో కొలనుపాకలో లక్షలాది మందితో భారీ స్థాయిలో జాంబవ దేవుడి జాతర నిర్వహిస్తామని తెలిపారు.ఈ జాతరను సమ్మక్క సారలమ్మ జాతర స్థాయిలో నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాంబవ దేవాలయ నిర్మాణానికి ప్రత్యేకంగా రూ.1000 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి ఐలయ్య,మామిడాల నరసింహులు,వానరాశి నరసింహులు,గంధమల్ల నరేష్, గంధమల్ల స్వామి, గ్యార మల్లేష్,వదిలేసి రమేష్, తారాల అంజయ్య,తక్కల ఎల్లయ్య,గ్యార మల్లయ్య, బొంకురి సంతోష్,గుండె యాదగిరి,బొంకురి రాములు, జంగా రాములు, జంగస్వామి,వార్డ్ సభ్యులు బొంకూరి మల్లయ్య,పైసా సంతోష్,రవి, అందే సుధాకర్ కందుల రామన్, తదితరులు పాల్గొన్నారు.

### మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట

## ఘరానా మోసం

### క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

హైదరాబాద్,మార్చి23(ఆర్ఎన్ఎ): క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టా÷–గ్గం÷ట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్ధిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷–గ్గం÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ౧÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు

# అక్రమ అరెస్టులని తీవ్రంగా ఖండిస్తున్నాం

### బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 23(ప్రభాత సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో సంస్థాన్ నారాయణ పురం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీసులను అడ్డం పెట్టుకొని బిజెపి నాయకులను అరెస్టు చేసి నారాయణపురం పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది అరెస్టు అయిన వారిలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కర్తి బిక్షం,మండల ప్రధాన కార్యదర్శి పుట్టపాక ఉపసర్పంచ్ బండమీది కిరణ్ మండల ఉపాధ్యక్షులు గుజ్జ ఉపసర్పంచ్ ఎలిజాల శీను ? తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా బిజెపి నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్విరాజు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి, అధికారంలోకి వచ్చాక కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు, తాము గెలిచిన వెంటనే ఆసరా పెన్షన్లు 4 వేలకు పెంచుతామని,రైతు భరోసా కింద ?15,000 ఇస్తామని చెప్పి,సాగు కాలం ముగుస్తున్నా పైసా విదిల్చలేదని, రుణమాఫీపై కూడా స్పష్టత లేదని మండిపడ్డారు, అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద నెలకు ?2,500 ఇస్తామన్న హామీ ఎటు పోయింది? సిలిండర్ సబ్సిడీ ఎంతమందికి అందుతోంది? అని వారు నిలదీశారు. అలాగే నిరుద్యోగ యువతకు నెలకు ?4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మర్చిపోయారని, గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందని ఎండగట్టారు.?"అధికారం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి గెలిచిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు బిజెపి వదిలిపెట్టదు అని ఆయన హెచ్చరించారు.



# భారతదేశంపై ఇరాన్-అమెరికా యుద్ధ ప్రభావం

ప్రపంచ పటంలో మధ్యప్రాచ్యం ఎప్పుడూ ఒక రగిలే అగ్నిపర్వతమే. కానీ ఇప్పుడు ఆ అగ్నిపర్వతం విస్ఫోటనానికి సిద్ధంగా ఉందా? అన్న ప్రశ్న ప్రపంచ దేశాల మేధావులను వేధిస్తోంది. అమెరికా అధ్యక్ష పీఠంపై డొనాల్డ్ ట్రంప్ తన రెండవ ప్రస్థానాన్ని ప్రారంభించిన వేళ, వైట్ హౌస్ నుండి వెలువడుతున్న సంకేతాలు మునుపెన్నడూ లేనంత గంభీరంగా ఉన్నాయి. మేము దేనికైనా సిద్ధం అన్న ట్రంప్ హెచ్చరికలు కేవలం మాటలకే పరిమితం అవుతాయా లేక పశ్చిమ ఆసియా ఆకాశంలో క్షిపణుల గర్జనలు వినిపిస్తాయా? అసలు ట్రంప్ దృష్టి ఇరాన్ మీద అంత కఠినంగా ఎందుకు ఉంది? ఈ ఉద్రిక్తతల వెనుక ఉన్న అసలు గేమ్ ప్లాన్ ఏమిటి?అమెరికా ఇరాన్ మధ్య వైరం నిన్న మొన్నటిది కాదు. ఇది దశాబ్దాల నాటి చేదు జ్ఞాపకం. 1979లో ఇరాన్‌లో వచ్చిన ఇస్లామిక్ విప్లవం ఈ రెండు దేశాల మధ్య స్నేహ వారధిని కూల్చేసింది. అప్పటి నుండి మొదలైన ఈ కోల్డ్ వార్ , ట్రంప్ మొదటి పాలనలో (2017-2021) పతాక స్థాయికి చేరుకుంది.గుర్తుందా? 2018లో అప్పటికే అమల్లో ఉన్న ఇరాన్ అణు ఒప్పందం (జీజూాూా) నుండి ట్రంప్ ఏకపక్షంగా బయటకు వచ్చారు. అది చాలదన్నట్లు, ఇరాన్ గర్వించే సైనిక మేధావి జనరల్ ఖాసిమ్ సులేమానీని 2020లో డ్రోన్ దాడితో హతమార్చడం ద్వారా అమెరికా తన ఉగ్రరూపాన్ని చూపింది. ఇప్పుడు 2025లో మళ్ళీ అధికారంలోకి వచ్చిన ట్రంప్, తన పాత గరిష్ట ఒత్తిడి (మీుఇఅఎబఎ్రాతీవంంబతీవ) మంత్రాన్ని మరింత పదును పెడుతున్నారు. ఇది కేవలం దౌత్య యుద్ధం కాదు, యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న సమయం.ట్రంప్ వ్యూహకర్తగా ఆలోచిస్తారు. ఆయన ప్రతి అడుగు వెనుక ఒక బలమైన కారణం ఉంటుంది. ఇరాన్ విషయంలో ఆయన దూకుడుకు ఐదు ప్రధాన స్తంభాలు ఉన్నాయి,ప్రపంచ అణు శక్తి సంస్థ (IAEA) లెక్కల ప్రకారం, ఇరాన్ తన యురేనియంను 60 శాతానికి పైగా సుసంపన్నం చేసింది. అణు బాంబు తయారు చేయడానికి 90 శాతం సుసంపన్నత చాలు. అంటే, ఇరాన్ అణు స్వప్నానికి కూతవేటు దూరంలో ఉందన్నమాట. ఇరాన్ చేతికి అణ్వాయుధం చిక్కితే, మధ్యప్రాచ్యంలో అమెరికా మాటకు విలువుండదు. అందుకే, ఆ బాంబు తయారీ కాకముందే దాన్ని నాశనం చేయాలనేది ట్రంప్ అసలు ప్లాన్. ట్రంప్ మరియు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మధ్య ఉన్న అనుబంధం జగద్విదితం. ఇరాన్ అణు కేంద్రాలను నేలమట్టం చేయాలని ఇజ్రాయెల్ ఎప్పటి నుంచో తహతహలాడుతోంది. కానీ, అమెరికా అండ లేకుండా అది అసాధ్యం. ఇప్పుడు ట్రంప్ రూపంలో ఇజ్రాయెల్‌కు ఒక బలమైన మిత్రుడు దొరికాడు. ఈ ఇద్దరు కలిస్తే ఇరాన్ మ్యాప్ మారిపోవడం ఖాయమన్నది విశ్లేషకుల మాట. మధ్యప్రాచ్యంలో ఇరాన్ ఒక శక్తివంతమైన షాడో కింగ్ లా వ్యవహరిస్తోంది. హమాస్, హెజ్బుల్లా, హూతీ రెబల్స్.ఇలా ఎక్కడ అలజడి జరిగినా దాని వెనుక ఇరాన్ హస్తం ఉంటుందని అమెరికా గట్టి నమ్మకం. సౌదీ అరేబియా వంటి అమెరికా మిత్ర దేశాలను కాపాడుకోవాలంటే, ఇరాన్ రెక్కలు విరవక తప్పదు. ఇరాన్ ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలున్న దేశాలలో ఒకటి. ఆంక్షల ద్వారా ఇరాన్ ఆర్థిక వెన్నెముకను విరిచి, ప్రపంచ మార్కెట్లో చమురు ధరలను తన నియంత్రణలోకి తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నారు. ఇది ఆర్థిక ఆధిపత్యం కోసం జరుగుతున్న పోరాటం కూడా. అమెరికా ఓటర్లకు ట్రంప్ ఒక స్ట్రాంగ్ మ్యాన్ . శత్రువుల కళ్లలోకి చూసి హెచ్చరించే నాయకుడిగా తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ఇరాన్ ఒక గొప్ప వేదిక. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో ఆయన తన దేశ ప్రజల మద్దతును కూడగట్టుకుంటు న్నారు.అమెరికా బెదిరింపులకు ఇరాన్ భయపడి పోతోందని అనుకుంటే పొరపాటే. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ మరియు సర్వోన్నత నేత ఆయతుల్లా ఖమేనీ తమ వైఖరిని స్పష్టం చేశారు. మా హక్కులను ఎవరూ లాక్కోలేరు అని వారు గర్జిస్తున్నారు. ఒకవేళ అమెరికా దాడి చేస్తే, ప్రపంచ వ్యాప్తంగా చమురు సరఫరా అయ్యే హర్మూజ్ జలసంధి ని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఇదే కనుక జరిగితే, ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం ఖాయం. ఎందుకంటే 20% ప్రపంచ చమురు అక్కడి నుంచే రావాలి.యుద్ధం ఎప్పుడు మొదలవుతుందో ఎవరూ చెప్పలేరు కానీ, మొదలైతే ఎంత కాలం సాగుతుందనే దానిపై రెండు రకాల అంచనాలు ఉన్నాయి. కేవలం ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా లేదా ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేయవచ్చు. ఇది ఒకట్రెండు రోజుల్లో ముగిసే ప్రహసనం కావచ్చు. ఒకవేళ ఇరాన్ ఎదురుదాడికి దిగితే, అది లెబనాన్, యెమెన్, సిరియా మీదుగా మధ్యప్రాచ్యం అంతటా విస్తరిస్తుంది. రష్యా మరియు చైనా గనుక ఇరాన్‌కు అండగా నిలిస్తే, అది మన కళ్ల ముందే మూడవ ప్రపంచ యుద్ధానికి (World War III) నాంది కావచ్చు.మనం ఎక్కడో దూరంగా ఉన్నాం కదా అని అనుకోవడానికి వీలు లేదు. ఇరాన్అమెరికా యుద్ధం జరిగితే మన వంటిళ్లలో మంటలు చెలరేగుతాయి.చమురు సరఫరా ఆగితే పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఫలితంగా నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుడి నడ్డి విరుగుతుంది.ఇరాన్‌లో భారత్ భారీగా పెట్టుబడి పెట్టిన చబహార్ ఓడరేవు ప్రమాదంలో పడుతుంది. ఇది మన వ్యూహాత్మక వాణిజ్యానికి పెద్ద దెబ్బ. గల్ఫ్ దేశాలలో ఉన్న లక్షలాది మంది భారతీయుల భద్రత ప్రశ్నార్థకమవుతుంది. వారి ఉద్యోగాలు పోతే మన దేశ ఆర్థిక వ్యవస్థకు వచ్చే విదేశీ మారక ద్రవ్యం నిలిచిపోతుంది. ప్రస్తుతానికి పరిస్థితి కత్తి మీద సాము లా ఉంది. ఒకవైపు యుద్ధ ట్యాంకులు సిద్ధమవుతుంటే, మరోవైపు ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు శాంతి చర్చల కోసం తలుపులు తడుతున్నాయి. ట్రంప్ కోరుకుంటున్నది పూర్తి నిరాయుధీకరణ ,ఇరాన్ కోరుకుంటున్నది ఆత్మగౌరవం . ఈ రెండింటి మధ్య రాజీ కుదరకపోతే ప్రపంచం ఒక చీకటి అధ్యాయంలోకి జారిపోయే ప్రమాదం ఉంది.శాంతి అనేది ఒక ఆప్షన్ కాదు, అది ఒక అవసరం. యుద్ధం వల్ల ఎవరూ గెలవరు, కేవలం శవాల దిబ్బలు మాత్రమే మిగులుతాయి. ప్రపంచ నాయకులు అహంకారాన్ని వీడి, ఆయుధాలను పక్కన పెట్టి, అవగాహనతో ముందుకు సాగాలని ఆశిద్దాం. ఎందుకంటే, మరో యుద్ధం భరించే శక్తి ఈ భూగోళానికి లేదు!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్

**దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి.**



మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృధా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృధా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృధాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ధి చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్ధరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి. ఆయరణలో దెబంతింటాయి.

# క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి

**ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది.**

ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది. భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా



2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు.సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలిం చడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి. సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని

# బెంగాల్ ఎన్నికల ప్రచారానికి చంద్రబాబు!

(మొదటి పేజీ తరువాయి)

అయితే గత అనుభవాల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ ఈసారి ముందే మేల్కొంది. సువెందు అధికారి ద్వారా దూకుడుగా వ్యవహరిస్తోంది. మమతా బెనర్జీ సైతం అదే స్థాయి దూకుడు కనబరుస్తున్నారు. దీంతో పశ్చిమ బెంగాల్లో రాజకీయ వాతావరణం మరింత పతాక స్థాయికి చేరింది. అయితే సర్వేలన్నీ మమతా బెనర్జీకి అనుకూలంగా ఉన్నాయి. ఇది ఎంత మాత్రం భారతీయ జనతా పార్టీకి మింగుడు పడడం లేదు.

**దేశ రాజకీయాలపై ప్రభావం..**

ఒక్క పశ్చిమ బెంగాల్లో ఇప్పుడు బిజెపి ఓడి మమతా బెనర్జీ గెలిస్తే దేశ రాజకీయాల్లో మార్పులు రావడం ఖాయం. అదే జరిగితే బిజెపికి ఇబ్బందికర పరిస్థితులు కూడా ఎదురవుతాయి. అందుకే బెంగాల్ విషయంలో ప్రత్యేక వ్యూహరచన చేస్తోంది బిజెపి. ప్రధానంగా ఏపీ సీఎం చంద్రబాబును ప్రచారం చేయించడం ద్వారా మమతా బెనర్జీకి చెక్ చెప్పాలని చూస్తోంది. అందుకే బెంగాల్లో ఎన్నికల ప్రచారానికి చంద్రబాబును ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలుస్తోంది. మూడు రోజులపాటు ఎన్నికల ప్రచారానికి రావాల్సిందిగా ప్రత్యేక ఆహ్వానం పంపినట్లు సమాచారం. దీనికి చంద్రబాబు సైతం సానుకూలంగా ఉన్నట్టు పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

**ఒకప్పటి స్నేహంతో..**

చంద్రబాబుతో రాజకీయంగా సన్నిహితంగా మెలిగారు మమతా బెనర్జీ. ఎన్డీఏ నుంచి చంద్రబాబు బయటకు వచ్చిన తర్వాత మమతా బెనర్జీ తో కలిసి బిజెపిని ఓడించేందుకు గట్టి ప్రయత్నాలు ఇచ్చేశారు చంద్రబాబు. అయితే ఆ ప్రయత్నం విఫలం కావడంతో తిరిగి బిజెపితోనే స్నేహం చేసి అధికారంలోకి రాగలిగారు. అయితే ఇప్పుడు అదే చంద్రబాబు ద్వారా మమతా బెనర్జీకి చెప్పాలని చూస్తోంది బిజెపి. వాస్తవానికి పశ్చిమ బెంగాల్లో తెలుగు ప్రజలు కూడా అధికంగా ఉన్నారు. చాలా నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను ప్రభావితం చేయగలరు. అందుకే చంద్రబాబుకు బిజెపి ప్రత్యేక ఆహ్వానం పంపగా ఆయన ప్రచారానికి వచ్చేందుకు ఒప్పుకున్నట్లు సమాచారం. చూడాలి మరి బెంగాల్లో రాజకీయం ఎటువైపు మొగ్గ చూపుతుందో.

# సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

(మొదటి పేజీ తరువాయి)

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

# ఓఆర్ఆర్‌పై డిసిఎంను ఢీకొన్న కారు

## దివంగత మాగంటి కూతుళ్లకు ప్రమాదం

హైదరాబాద్,మార్చి23(ఆర్ఎన్ఎ): దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కూతుళ్లు ప్రయాణిస్తున్నవాహనం ప్రమాదానికి గురైంది. ఆదివారం రాత్రి మాగంటి కూతుళ్లు ప్రయాణిస్తున్న కారు ఓఆర్ఆర్‌పై గచ్చిబౌలి నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వైపు వెళ్తుండగా డీసీఎం వాహనాన్నిఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మాగంటి పెద్ద కూతురు అక్షరకు తీవ్రగాయాలు కాగా.. చిన్నకూతురుతోపాటు మరో వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి. దీంతో వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. నార్సింగ్ పోలీస్ అకాడమి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. పెద్ద కూతురు అక్షర చికిత్స అనంతరం కోలుకుంటుందని, చిన్న కూతురు స్వల్ప గాయాలపాలైందని కుటుంబసభ్యులు తెలిపారు. తమ స్నేహితులను ఎయిర్‌పోర్టులో వదిలిపెట్టి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

# టూ వీలర్‌ను ఢీకొన్న చెత్త వాహనం

## ద్విచక్రవాహనం కిందపడి వ్యక్తి మృతి

హైదరాబాద్:లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఒకరు మృతి చెందారు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని కీసర ఓఆర్ఆర్ వద్ద చెత్త లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రమాదం జరిగింది. యాదాద్రి జిల్లా బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామానికి చెందిన రవీందర్ (54) ద్విచక్ర వాహనంపై కీసర మీదుగా మల్యాలకు వెళ్తుండగా లారీ ఢీ కొంది. దీంతో లారీ వెనుక టైర్ కింద పడి పోయి మృతి చెందాడు. కీసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు.

# తల్లిదండ్రులను చూసుకోని ఉద్యోగుల జీతంలో కోత

(మొదటి పేజీ తరువాయి)



పాలన చూసుకోనివారు ప్రభుత్వ ఉద్యోగులైనా, ప్రైవేటు ఉద్యోగులపైనా వారి జీతాలను కట్ చేసి, వృద్ధ తల్లిదండ్రులకు ప్రభుత్వమే అందించనుంది. ఇందుకు సంబంధించిన బిల్లును ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టనుంది. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఎవరైనా తమ తల్లిదండ్రులను అనాథలుగా వదిలేస్తే, అటువంటి వారి జీతాల నుంచి కనీసం 15 శాతం లేదా రూ.10 వేలు కోత పెట్టేలా బిల్లు ముసాయిదా తయారు చేసింది. ఈ డబ్బు నేరుగా ఉద్యోగుల తల్లిదండ్రుల అకౌంట్లకు జమ ప్రభుత్వం జమ చేస్తుంది. ప్రస్తుతం అస్సాంలో పేరెంట్స్ రెస్పాన్సిబిలిటీ అండ్ నార్మ్ ఫర్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ చట్టంగా దీనిని అమలు చేస్తున్నారు. అదే స్ఫూర్తితో ఇక్కడ కూడా 'తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ యాక్ట్ (టీఈఏఎంపీఎస్)- 2026 అనే పేరుతో కొత్త చట్టాన్ని ప్రభుత్వం తీసుకురానుంది. అయితే తెలంగాణలో ప్రజా ప్రతినిధులకు కూడా ఈ చట్టాన్ని వర్తింపజేయనున్నారు. తల్లిదండ్రులకు కుమారుడు లేకుండా కుమార్తె ఉండి ఉంటే.. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆ కుమార్తె చూసుకోవాల్సి ఉంటుంది. ఆమెకు కూడా ఇవే నిబంధనలు వర్తిస్తాయి. ఇలా కాకుండా.. తల్లిదండ్రులు బతికుండగానే కొడుకు చనిపోతే.. వారి కోడలు ఈ బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందనిస్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లును సోమవారం రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించింది. దీనిని ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదం పొందనుంది. కాగా, వృద్ధ తల్లిదండ్రులకు ఆర్థిక భద్రత, భరోసా కల్పించే చట్టాన్ని తీసుకురావడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# రేవంత్ కోర్టులో జీవన్ రెడ్డి బంతి!





(మొదటి పేజీ తరువాయి)

కానీ మంత్రి శ్రీధర్ బాబు లాంటి వారిని పంపించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆయనను ఇంకా పార్టీలోనే కొనసాగించాలని భావిస్తోంది. అయితే జీవన్ రెడ్డి కోరికను మాత్రం మన్నిస్తేనే ఆయన పార్టీలో కొనసాగుతారు. అంటే గులాబీ పార్టీ ఎమ్మెల్యే సంజయ్ ను వదులుకుంటారా? ఆయన కంటే జీవన్ రెడ్డికి ప్రాధాన్యం ఇస్తారా? అన్నది చూడాలి.

**చంద్రబాబు మాదిరిగానే..**

రాజకీయంగా రేవంత్ రెడ్డి చంద్రబాబుకు శిష్యుడు. అత్యంత సన్నిహితుడు కూడా. చంద్రబాబు మాదిరిగానే వ్యూహాలు రచించగలడు. ఇప్పుడు జీవన్ రెడ్డి విషయంలో రేవంత్ శైలి అలానే ఉంది. ఎవరైనా టిడిపి నుంచి బయటకు వెళ్లిపోయేందుకు సిద్ధంగా ఉంటే చంద్రబాబు తన దూతలను పంపిస్తారు. సమగ్రంగా వివరాలు సేకరిస్తారు. అవతలి వ్యక్తి డిమాండ్లు బాగుంటే అందుకు సహేతుకమైన కారణాలతో ముందుకు వెళ్తారు. వీలైనంతవరకు పార్టీలోనే కొనసాగించేలా చూస్తారు. ఇప్పుడు జీవన్ రెడ్డి విషయంలో రేవంత్ రెడ్డి అనుసరించిన తీరు కూడా అదే. చివరి వరకు జీవన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో కొనసాగేలా ప్రయత్నాలు జరుగుతాయి. అవి శృతి మించి జీవన్ రెడ్డి వెళ్లి పోతే మాత్రం ఆ తప్పు తన పై పడకుండా చూసుకుంటారు రేవంత్. చంద్రబాబు ఫార్ములా కూడా అదే.

**అప్పట్లో కేశినేని విషయంలో..**

2024 సార్వత్రిక ఎన్నికల కు ముందు విజయవాడ ఎంపీగా ఉన్న కేశినేని నాని ఇదే మాదిరిగా పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయేందుకు సిద్ధపడ్డారు. ఆ సమయంలో కూడా చంద్రబాబు తరుపున కొంతమంది నేతలు మధ్యవర్తిత్వం వహించారు. చంద్రబాబు ఒకరిద్దరూ నేతలను పంపించి కేసినేని నానితో మాట్లాడించారు. అయితే చంద్రబాబు ఇక్కడే ఒక జాగ్రత్త తీసుకుంటారు. వెళ్లిపోయే వారికి ఎటువంటి హామీలు ఇవ్వరు. తన మాటగా మాత్రమే చెప్పాలని చెబుతారు. అవతలి వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే తీసుకుంటారు. ఇప్పుడు జీవన్ రెడ్డి విషయంలో కూడా రేవంత్ అలానే వ్యవహరించినట్లు తెలుస్తోంది. కేవలం జీవన్ రెడ్డి అభిప్రాయాన్ని మాత్రమే తీసుకున్నట్లు సమాచారం.

**ప్రాధాన్యం ఇవ్వాలని..**

గులాబీ పార్టీని దెబ్బతీయాలన్న లక్ష్యంతో చాలామంది ఎమ్మెల్యేలను ఆకర్షించింది కాంగ్రెస్ పార్టీ. అలా జీవన్ రెడ్డి పై గెలిచిన సంజయ్ ను కాంగ్రెస్ పార్టీలోకి తెచ్చుకుంది. ఆయనకు ప్రాధాన్యమిస్తోంది. అయితే నాపై గెలవవచ్చు కానీ.. అంతకుముందు గెలిచిన వ్యక్తిని నేను అంటూ జీవన్ రెడ్డి వాదిస్తున్నారు. నా ప్రమేయం లేకుండా పార్టీలో తీసుకోవడమే కాదు ప్రాధాన్యం ఇవ్వడాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు పార్టీ దూతల వద్ద కూడా అదే ప్రస్తావన చేశారు. తనకు ప్రాధాన్యం ఇస్తేనే అంటూ నిబంధన విధించారు. దానికి కట్టుబడి ఉంటేనే కాంగ్రెస్లో కొనసాగుతానని స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు బంతి కాంగ్రెస్ హై కమాండ్ కోర్టులో ఉంది. అన్నింటికీ మించి సీఎం రేవంత్ రెడ్డి పరిధిలో ఉంది. ఆయన తీసుకునే నిర్ణయం మేరకు మాత్రమే జీవన్ రెడ్డి కాంగ్రెస్ లో ఉంటారా? గులాబీ పార్టీలో చేరుతారా అనేది తేలనుంది.

# ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఇహెచ్ఎస్ బిల్లులపై నేరుగా సమీక్ష

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ నిర్వహణలో సమూల మార్పులు శ్రీకారం చుట్టారు. గత కొంతకాలంగా ఈహెచ్ఎస్ బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం ఇకపై అన్ని రకాల లావాదేవీలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ పద్ధతిలోనే నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నూతన విధానం ద్వారా ఆసుపత్రులు అందించే చికిత్స బిల్లులు నేరుగా ఆన్‌లైన్ ద్వారానే ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కార్యాలయానికి చేరుతాయి, తద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చెల్లింపుల పక్రియ వేగవంతం అవుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్న ఈహెచ్ఎస్ విధానాన్ని ప్రభుత్వం సమగ్రంగా పునఃసమీక్షించి, ఉద్యోగులు , పెన్షనర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మరింత సరళీకృతమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పాత పద్ధతిలో ఉన్న సాంకేతిక లోపాలను సరిదిద్ది, ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా ఆసుపత్రులకు సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలని, తద్వారా ఉద్యోగులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స (అజీబర్గ ÷బబ ÷ుస।జీబిప।నిబి) నిరంతరాయంగా అందాలని ఆయన స్పష్టం చేశారు.

# ఇంటిపై దాడి,ధ్వంపై అంబటి ఫిర్యాదు

### ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం దారుణం

### న్యాయం చేయకపోతే సుప్రీం కోర్టు గడప తొక్కుతా

గుంటూరు: తన ఇల్లు, ఆఫీసుపై జరిగిన దాడిపై చర్యలు తీసుకోవాలంటూ మాజీ మంత్రి అంబటి రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి కేసులో విచారణ అధికారిని మార్చాలని, నల్లపాడు పోలీస్ స్టేషన్ లో కస్టోడియల్ టార్చర్ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని రెండు ఫిర్యాదులు చేశారు. టీడీపీ నాయకుల దాడికి పోలీసులు పూర్తిగా సహకరించారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని తాను ఫిర్యాదు చేసే వరకూ కేసు నమోదు చెయ్యలేదన్నారు. ఏడేళ్ల లోపు శిక్షపడే సెక్షన్లతో కేసు నమోదు చేసినా జైలులు పంపి తన ఇంటిపై దాడి చేసినవారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారన్నారు. పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు నా కేసు వ్యవహారంలో దారుణంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఇక్కడ న్యాయం జరగకపోతే హైకోర్టు, అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తామని తేల్చిచెప్పారు. జనవరి 31న తన ఇల్లు, కార్యాలయంపై సుమారు 7 గంటల పాటు దాడి జరిగిందని ఆరోపణ చేశారు. దాడి తర్వాత తనను అరెస్ట్ చేసి 18 రోజుల తర్వాత బెయిల్‌పై విడుదల చేసినట్లు వెల్లడించారు. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయలేదని విమర్శలు చేశారు. పిర్యాదు చేసిన తర్వాతే కేసు నమోదు చేశారని ఆరోపణలు చేశారు. తన ఇంటిపై దాడి, హత్యాయత్నం, ఆస్తి నష్టం కేసులు నమోదు చేయాలన్నారు. సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు జరపాలని, నల్లపాడు పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజ్ స్వాధీనం చేసుకోవాలన్నారు. ఈ ఘటన వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఉన్నారని ఆయన ఆరోపించిన అంబటి రాంబాబు.. అలాగే టీడీపీ నేతలతో పోలీసులు కుమ్మక్కయ్యారని కూడా విమర్శించారు. తనపై నమోదైన కేసులు, అరెస్ట్ విధానంపై ఇప్పటికే హైకోర్టులో రిట్ పిటిషన్ వేసినట్లు తెలిపారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

# సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

## అభినందనలు తెలుపుతో ఎక్స్‌లో పవన్ పోస్ట్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ అధిపతిగా నిరవధికంగా 8,931 రోజుల సేవ పూర్తి చేసిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోడీ రాజకీయ ప్రయాణం, భారత ప్రధానిగా కొనసాగుతూ దేశానికి విశేష సేవలు అందించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పదవిలో గడిపిన కాలం మాత్రమే కాకుండా, అచంచల సంకల్పం, అలసటలేని కృషి, దేశ సేవకు అంకితమైన జీవితం ప్రధాని మోడీని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని ఆయన అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. 'గ్రాస్ రూట్ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి దేశాన్ని నడిపిస్తూ 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతంతో పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చారు' అని పవన్ కల్యాణ్ అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, త్యాగం, అపార కృషితో కొనసాగుతున్న నాయకత్వం దేశ అభివృద్ధికి దోహదపడిందని తెలిపారు. మౌలిక వసతులు, పేదల సాధికారత, డిజిటల్ మార్పులు వంటి రంగాల్లో ప్రధాని మోడీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్టను పెంచడంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ పాత్ర కీలకమని పేర్కొన్నారు పవన్ కల్యాణ్? ఈ మైలురాయి నిజమైన నాయకత్వం స్థిరత్వం, నిబద్ధత, స్వార్థరహిత సేవపై ఆధారపడుతుందని గుర్తుచేస్తుందని అన్నారు. ఇక, ప్రధాని మోడీకి మరింత ఆరోగ్యం, శక్తి కలగాలని, దేశసేవలో ఇంకా ఎన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు..

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013.T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.